# Visit of External Affairs Minister to Georgia (July 09-10, 2021)

July 08, 2021

## విదేశీ వ్యవహారాల మంత్రి జార్జియా పర్యటన (జూలై 09-10, 2021)

జూలై 08, 2021

1. జార్జియా ఉప ప్రధాన మంత్రి మరియు విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ డేవిడ్ జల్కాలియాని ఆహ్వానం మేరకు, విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ 2021 జూలై 09-10 తేదీల్లో జార్జియాలో అధికారికంగా పర్యటించనున్నారు. స్వంతంత్ర జార్జియా దేశానికి ఒక భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రి చేపడుతున్న తొలి పర్యటన ఇది.

2. ఈ పర్యటన సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రి తన సహచర జార్జియా విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక సంబంధాల్లోని వివిధ అంశాలను చర్చించడం కోసం ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నారు అలాగే ప్రాంతీయ మరియు ప్రపంచ ప్రయోజనాలపై తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకోనున్నారు. పర్యటన సందర్భంగా ఆయన ఇతర ప్రతినిధులను కూడా కలుసుకునే అవకాశం ఉంది.

3. జార్జియా సెయింట్ క్వీన్ కెటెవాన్‌కు సంబంధించిన పవిత్రమైన చారిత్రక అవశేషాన్ని జార్జియా ప్రభుత్వం మరియు ప్రజలకు విదేశీ వ్యవహారాల మంత్రి అందజేయనున్నారు. బిలిసి నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని కూడా ఆయన ఆవిష్కరించనున్నారు.

4. భారత్ మరియు జార్జియా మధ్య నెలకొన్న సన్నిహిత, సుహృద్భావ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ పర్యటన దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**

**జూలై 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.